క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగమ్మ

డుంబ్రిగుడ: కించుమండ, కొర్రా, కితలంగి ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ నాగమ్మ మంగళవారం పరిశీలించారు. బీఎల్‌వోలు ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం నేడు

కొయ్యూరు: కొయ్యూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభిస్తారని ఏవో ఉమాదేవి మంగళవారం తెలిపారు.

క్రీడా సామగ్రి అందజేత



కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం తదితరులు

గంగవరం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సమకూర్చిన క్రీడా సామగ్రిని క్రీడాకారులకు ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పోటీల్లో ఉత్తమ ప్రదర్శ కనబరచాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో మల్లేశ్వరరావు, సర్పంచ్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు



వీధిలైట్లు, డస్ట్‌బిన్‌లను పంపిణీ చేస్తున్న జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, నాయకులు

కొయ్యూరు: అరకు ఎంపీ మాధవి నిధులతో కొనుగోలు చేసిన వీధిలైట్లు, డస్ట్‌బిన్‌లను మంగళవారం జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఎంపీ మాధవి కేటాయించిన నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. వైస్ ఎంపీపీ ఎ.నూకాలు, సర్పంచ్‌లు పి.సింహాచలం, కె.సత్యనారాయణ, టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యుడు ఎస్.కిరణ్, ఎంపీడీవో ఎల్.సీతయ్య, నాయకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డి.భీమవరంలో వికసిత్ భారత్

అడ్డతీగల: మండలంలోని డి.భీమవరంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో కె.బాపన్నదొర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పథకాల ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మాట్లాడారు. ఏపీవో మణికుమారి, దుప్పులపాలెం వైద్యాధికారి స్పందన, సర్పంచ్‌లు కించు పెద్దబ్బాయి, చెక్కా శంకరబాబు పాల్గొన్నారు.

పలకలు, పెన్నులు పంపిణీ



విద్యార్థులకు పలకలు, స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న సర్పంచులు భాగ్యవతి, త్రినాథ్

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ తుమ్మిడిపుట్టు, కర్లపొదర్, సుత్తిగుడ, లక్ష్మీపురం పాఠశాలల్లో మంగళవారం జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు భాగ్యవతి, త్రినాథ్‌లు విద్యార్థులకు పలకలు, స్టడీ మెటీరియల్, పెన్నులను అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని బాగా చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. టీచర్లు రాజు, రామచందర్, కేశవరావు, లైకోన్ పాల్గొన్నారు.



రైతన్న నేస్తాలు.. ఆర్‌బీకేలు

- ఎరువులు, విత్తనాలు పంపిణీ
- చెంతకే సేవలు
- ఆనందంలో రైతులు

గత టీడీపీ ప్రభుత్వం వ్యవసాయం దండగ అంది.. రైతుల విత్తనాలు, ఎరువుల కోసం నానా అవస్థలు పడేవారు..అప్పులు చేసి సాగే చేసేవారు.. పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాలు ఎదుర్కొనేవారు..ఆరుగాలం శ్రమించిన కష్టం వృథా అయ్యేది..అప్పులు మిగిలేవి... అదంతా గతం.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయం పండగలా మారింది. జగన్ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచి విత్తు నుంచి పంట కొనుగోలు వరకు సాయం అందిస్తోంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాత చెంతకే అన్ని సేవలు అందిస్తోంది.



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి (ఫైల్)

చింతపల్లిరూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రైతు భరోసా కేంద్రాలతో అన్నదాతకు మరింత మేలు జరుగుతోంది. రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తోంది. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తోంది. దీంతో రైతులు పొరుగు రాష్ట్రమైన ఒడిశా వెళ్లాల్సిన కష్టం తప్పింది. ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం పంట కొనుగోలు చేయడంతో రైతులకు దళారుల బెడద లేకుండా పోయింది.

ఆర్‌బీకేల ద్వారా విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటు అక్కడి సిబ్బంది ద్వారా పంటల సాగుపై సలహాలు, సూచనలు అందిస్తోంది. ఈ-క్రాప్ నమోదు పక్రియ ప్రవేశపెట్టి రైతులకు పంట బీమాను కల్పిస్తోంది. ఆర్‌బీకేల్లో కియాస్కో డిజిటల్ యంత్రాన్ని ప్రవేశపెట్టి రైతులకు కావాలసిన ఎరువులు ,విత్తనాలును అందులోనే నమోదు చేసుకోనేలా కొత్తరూపం దాల్చింది. ఈ కియాస్కో ద్వారా రైతులకు పంట దిగుబడి, పంటలో నష్టాలను ఏలా అధిగమించాలి, విక్రయించుకోవాలని తదితర అంశాలన్నీ అందుబాటులో ఉంచారు. మండలంలోని ఆర్‌బీకేల ద్వారా వరి, రాజ్‌మా, రాగులు, కొర్రలు, వేరుశనగ తదితర పంటల విత్తనాలు పంపిణీ చేస్తున్నారు.

విత్తనాల పంపిణీ వివరాలు

- వేరుశనగ: 96 క్వింటాళ్లు 187 మంది రైతులకు
- వరి -895 క్వింటాళ్లు 500 మందికి
- రాగులు-10.5 క్వింటాళ్లు 204 మందికి
- రాజ్మా-708 క్వింటాళ్లు 4537 మందికి
- పచ్చిరోట్ట-95 క్వింటాళ్లు 684 మందికి
- చిన్నగెడ్డ ఆర్‌బీకే పరిధిలో వరి 55 మందికి 26 కింటాళ్లు , రాజ్మా175 మందికి 19 క్వింటాళ్లు , వేరుశేనగ 40 మందికి 20 క్వింటాళ్లు అందజేశారు.
- తాజంగి ఆర్‌బీకే పరిధిలో వరి 120 మందికి 35 కింటాళ్లు, రాజ్మా 120 మందికి 15 కింటాళ్లు, వేరుశనగా 15 మందికి 6 క్వింటాళ్లు, రాగి 18 మందికి 100 కిలోలు పంపిణీ చేశారు.
- గొందిపాకలు ఆర్‌బీకే పరిధిలో వరి 150 మందికి 20 క్వింటాళ్లు, రాజ్మా 220 మందికి 38 క్వింటాళ్లు ,రాగులు 25 మందికి 100 కిలోలు అందజేశారు.
- అన్నవరం ఆర్‌బీకే పరిధిలో వరి 90 మందికి 27 క్వింటాళ్లు, రాజ్మా 190 మందికి 38 క్వింటాళ్లు అందజేశారు.
- అంజలి శనివారం ఆర్‌బీకే పరిధిలో వరి 120 మందికి 58 క్వింటాళ్లు, రాజ్మా 218 మందికి 25 క్వింటాళ్లు అందజేశారు.



రైతులకు విత్తనాలు అందిస్తున్న సిబ్బంది

మండలం : చింతపల్లి		
పంచాయతీలు	:	17
గ్రామాలు	:	245
జనాభా	:	80వేలు
రైతులు	:	11,656
ఆర్బీకే కేంద్రాలు	:	19
నిర్మాణంలో ఉన్నవి	:	14
అందుబాటులో ఉన్నవి	:	5
ఒక్కో ఆర్బీకేకి		రూ.21.80లక్షలు
మొత్తం నిధులు		రూ.4.79కోట్లు



రైతులకు పంటల సస్యరక్షణ చర్యలపై సూచనలిస్తున్న అధికారి శ్రీనివాస్



రైతులకు కియాస్కో ద్వారా ఎరువుల వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

ఆర్‌బీకేలతో మేలు



ఇప్పటి వరకు విత్తనాలు కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేది. సంతల్లో నకిలీ విత్తనాలు కోని మోసపోయే వాళ్లం. ఇప్పుడు ఆర్బీకేల్లో రాయితీపై విత్తనాలు, ఎరువులు పంపీణీ చేస్తున్నారు. వ్యవసాయ యంత్రాలను కూడా హైరింగ్ ద్వారా అందిస్తోంది. ఆర్‌బీకేలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వ సాయంతో చాలా ఆనందంగా ఉంది.

– కావేర్ల రామరావు, రైతు, తాజంగి

తొలగిన ఇబ్బందులు



గతంలో విత్తనాలు, ఎరువుల కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. నాణ్యమైన సరకు దొరికేది కాదు. పైపెచ్చు రవాణా ఖర్చులు తడిసిమోపెడు. ఇప్పుడు ప్రభుత్వం గ్రామాల్లోనే ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రంలో అన్నీ లభిస్తున్నాయి. ఎక్కడికీ వెళ్లాల్సిన పనిలేదు. చెంతకే సేవలందం ఎంతో ఆనందంగా ఉంది.

– పి.లక్ష్మి, చెరుకుంపాకలు

నూరు శాతం సేవలు



ఆర్‌బీకేల ద్వారా రైతులకు నూరుశాతం సేవలు అందిస్తున్నాం. రాయితీపై విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు పంపిణీ చేస్తున్నాం. పంట సాగుపై సలహాలు, సూచనలు అందిస్తున్నాం. సిబ్బంది క్షేత్రస్థాయి పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు రైతుల చెంతకే సేవలందిస్తున్నాం.

– బి.శ్రీనివాస్, వ్యవసాయ అధికారి, చింతపల్లి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లలిత కుమారి

మారేడుమిల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సార్ల లలితకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ లలితకుమారి మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పీహెచ్‌సీ వైద్యాధికారులు మాట్లాడుతూ బర్త్ వెయిటింగ్ హాల్‌కు గర్భిణులను తీసుకువచ్చిన వారు ఉండటానికి ఇష్టపడడం లేదని, పీహెచ్‌సీకి రోగుల సంఖ్య తగ్గిందని, మూఢ నమ్మకాలు, నాటు వైద్యం మీద ఆధారపడుతున్నారని, వారికి అవగహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సిబ్బంది మాట్లాడుతూ అక్రమ విద్యుత్ వినియోగంపై దృష్టి సారించాలని కోరారు. అడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్పోర్ట్స్ కిట్లను అదికారులు, ప్రజాప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో వీరాకిషోర్, జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ బాబు, ఎంమ్మార్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



ఎటపాకలో వరి పనలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు



దేవీపట్నంలో వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

ఎటపాక/దేవీపట్నం: ఎటపాక, దేవీపట్నం మండలాల్లోని ఇటీవల మిచాంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలను ఎంపీపీ కె.మురళీ, కె.బాబ్జీ, ఎంపీటీసీ జి.వెంక్రటామిరెడ్డి, సర్పంచ్ జి.సీతాలక్ష్మి, నాయకులు కె.సత్యనారాయణ, కన్నయ్య, శశికుమార్, ఎంఏవో ప్రశాంతి తదితరులు పరిశీలించారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం తుపాను బాధిత రైతులకు ఆదుకుంటుందని, పరిహారం అందజేస్తుందన్నారు. పంట నష్టాన్ని ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు దృష్టికి తీసుకెళ్తామన్నాచెప్పారు.

సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్/జి.మాడుగుల/అనంతగిరి/ముంచంగిపుట్టు/కొయ్యూరు/ఎటపాక/రాజవొమ్మంగి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం ఆందోళన చేశారు. వేతనాలు పెంచాలని, పింఛన్ ఇవ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. ఉమామహేశ్వరరావు, నాగమ్మ, వెంకటలక్ష్మి, కళావతి, మోస్య పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మెబాట

పెదబయలు/కొయ్యూరు: జిల్లాలో పలు ప్రాంతాల్లో తపాలశాఖ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. వేతనాలు పెంచాలని, అకౌంట్‌ల టార్గెట్‌లు అపాలని డిమాండ్‌చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



పాస్టర్లను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

అనంతగిరి: మొండిజామిగుడలో మంగళవారం జాయ్ అండ్ పీస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలోని ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘకాపరి పీటర్, మహిళ సీనియర్ పాస్టర్లను సన్మానించారు. వాక్యా సందేశాన్ని పాస్టర్ చిట్ట సతీష్‌రెడ్డి అందించారు. డైరెక్టర్ కీర్తన సహకారంతో నిరుపేదలకు చీరలను పంపిణీ చేశారు. పాస్టర్లు కుమార్, సూర్యారావు, బక్తమోహన్ పాల్గొన్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి

కొయ్యూరు: బాలారం,కంతారం,నడింపాలెం, లుభుర్తి,కాకరపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పోలీసు మైత్రి కార్యక్రమంలో ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. సమస్యలను తమకు తెలియజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

రైతులను ఆదుకోవాలి

ఎటపాక: మురుమూరు,గౌరిదేవిపేట ప్రాంతాల్లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మిర్చి రైతులతో మాట్లాడారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి



పానిరంగినిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉషారాణి, నేతలు



బూసిపుట్టుతో పల్లె నిద్ర చేస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రంజపల్లి ఉషారాణి అన్నారు. మండలంలోని పెదలబుడు పంచాయతీ సచివాలయం-3 పరిధిల పానిరంగిని గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారన్నారు. సీఎం జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు భీమరాజు, శత్రుగున్, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, కన్వీనర్లు రాధ, ఆశాలత, గణేష్, నర్సింగ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: పెదకోట పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.



పెదకోటలోని పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, తదితరులు

స్వామి, సర్పంచ్ అన్నపూర్ణదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రావన్, జేసీఎస్ కో-ఆర్డినేటర్ గంగులు, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

హుకుంపేట: తడిగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండలరావు, సర్పంచ్ రంజిత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



ఎల్లవరంలో పథకాలను బోర్డును ప్రదర్శిస్తున్న నాయకులు

ముంచంగిపుట్టు: బూసిపుట్టులో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రాజమ్మ, కన్వీనర్ కొండలరావు, నాయకులు పాల్గొన్నారు.

అడ్డతీగల: ఎల్లవరంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ మోహన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు సూర్యకాంతం, సర్పంచ్‌లు నూకరత్నం, అచ్చియ్యమ్మ, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో భూరీసర్వే

అనంతగిరి: మండలంలోని కివర్ల పంచాయతీ టెంకలవలస, నక్కులమామిడి గ్రామాల్లో రెవిన్యూశాఖ అధికారులు రీసర్వే చేపట్టనున్నారు. భూ సమస్యల పరిష్కారానికి రీసర్వేతో ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేశారని పార్టీ యువజన నాయకుడు నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం గిరిజనులకు భూ రీసర్వే నోటీసులను అందజేశారు. వీఆర్వోలు రాధ, సర్వేయర్లు దాసు, సునీత తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

రాజవొమ్మంగి: గ్రామ వలంటీర్ల, సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న రిఫ్రెషర్ ట్రైనింగ్ క్లాసులను బాపట్ల, సామర్లకోట నుంచి వచ్చిన అబ్జర్వర్లు శ్రీనివాసరావు, వేణుగోపాల్ పలు సూచనలిచ్చారు. విధుల్లో నిర్లక్ష్యం వద్దని, అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలని సూచించారు. శిక్షకులు సుధారాణి, రమేష్ పాల్గొన్నారు.

క్షయ నివారణకు కృషి



దేవరమడుగులులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి



జి.మాడుగులలో మాట్లాడుతున్న జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ విశ్వేశ్వరనాయుడు

జి.మాడుగుల/వై.రామవరం: జి.మాడుగులలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ టి.విశ్వేశ్వర నాయుడు మంగళవారం పర్యటించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. టీబీ, డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంచి సేవలందించాలన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు వినియోగిస్తే త్వరితగతిన క్షయ దూరమవుతుందన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రవిచంద్రశేఖర్, ఎంపీహెచ్‌ఈవో ఎన్ ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వై.రామవరం మండలం దేవరమడుగులు గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, సర్పంచ్ నూకరాజు మాట్లాడారు. క్షయ నిర్మూలన, టీబీపై అవగాహన కల్పించారు. ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బయలుగూడలో బోరు పనులు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రామన్న



మట్టుజోరులో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం



చెరుకుంపాకలలులో తాగునీటి పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: మండలంలో బస్కి పంచాయతీ బయలుగూడ గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.7.50 లక్షలతో సోలార్ బోర్ పనులు వైస్ ఎంపీపీ కిల్లో రామన్న మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం ప్రతి గ్రామంలో పైపులైన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నట్టు చెప్పారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: కామయ్యపేటలో రూ.52.75లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. పీఆర్ జేఈ సంజీవరావు, సర్పంచ్‌లు సాంబ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: లోతుగెడ్డ పంచాయతీ చెరుకుంపాకలలో రూ.7.5లక్షలతో నిర్మించనున్న తాగునీటి పథకం పనులకు కన్వీనర్ శ్రీరాములు, జోసఫ్, లక్ష్మీ, సింహాచలం, గోపాల్, లక్ష్మణ్ తదితరులు శంకుస్థాపన చేశారు.